# సిద్దిపేట పవర్

ప్రతి క్షణం ప్రజల పక్షం

తెలుగు దినపత్రిక

సిద్దిపేట పవర్ తెలుగు దినపత్రిక లో పని చేయుటకు విలేకర్లు కావలెను ఎటువంటి టార్గెట్స్ లేవు. మరిన్ని వివరాలకు సంప్రదించండి

ఆదివారం 16-02-2025 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు | సంపుటి 01 | సంచిక 29 | వెల : 06 రూ


# కులాల మధ్య చిచ్చు పెడుతున్న ముఖ్యమంత్రి

**- రాహుల్ గాంధీ మెప్పు పొందడానికే మోడీ కులంను తెరపైకి తేవడం !!**

**- ఓబీ సి జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్**





సిద్దిపేట పవర్ దినపత్రిక: కులాల మధ్య తగాదాలు పెట్టడానికే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ మెప్పు పొందడానికే మోడీ కులంను తెరపైకి తేవడం జరిగిందని రాజ్యసభ సభ్యులు, పార్లమెంట్ పోలిట్ బ్యూరో మెంబర్, ఓబీ సి జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ విమర్శించారు. సిద్దిపేటలోనీ హరిత హెూటల్ లో జరిగిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు.రాహుల్ గాంధీకి పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని అన్నారు.ముస్లింలను బీసీల్లో చేర్చి ఓట్ల కోసం పాకలాడుతున్నారని తెలిపారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనందుకు, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వచ్చి క్షమాపణలు చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో మాటల తూటాలతో ఓట్లు పొందిన రేవంత్ రెడ్డి ప్రజల ఉసురు పోసుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం డిఏలు ఇస్తే ఢిల్లీలో బిజెపికి అండగా నిలబడ్డారు, కానీ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. రిటైర్మెంట్ ఉద్యోగులు కోర్టుకు వెళ్లి బెనిఫిట్స్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయని అన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే అడ్డు అదుపు లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి, రేవంత్ రెడ్డి కి అడ్డుకట్ట వేయాలని కోరారు. ప్రజలు బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ వైపు చూస్తున్నారని అన్నారు. మెదక్ నుంచి ఇందిరా గాంధీ గెలిచి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, నాయకులు విభీషన్ రెడ్డి,వెంకట్, దినేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలి





సిద్దిపేట పవర్ దినపత్రిక: గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయం లో ఎటువంటి రాజి పడకుండా కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు లోగల మహత్మ జ్యోతి భాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు.ఈ గురుకులం లో 484మంది బాలికలు విద్యను అభ్యశిస్తున్నట్లు, గురుకులానికి కావలసిన సౌకర్యాల గూర్చి అడగ్గా ఇడ్లి పాత్రలు, కొన్ని బాగోన్లు కావాలని, డార్మెటరీ లో విండోస్ డోర్స్ రిపేర్ ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అన్ని సౌకర్యాలు అందిస్తానని హామీ ఇచ్చారు. డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట చేసే సిబ్బందితో మాట్లాడారు.కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పాటించాలని సామాగ్రి దొరకలేదని సాకులు చెప్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు వాడకూడదనీ సూచించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బై పి సి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్ట్ పైన గ్రిప్ ఉండాలని ఇష్టంతో చదవాలని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడుతుంటే వస్తాయని, అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున బాగా ప్రిపేర్ మరియు రివిషన్ చెయ్యాలని సమయం వృధా చెయ్యవద్దని అల్ థ బెస్ట్ తెలిపారు.కలెక్టర్ వెంట గజ్వేల్ తహసీల్దార్, ఎంపిడివో గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**- ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి**

**- హౌజింగ్, రెవెన్యూ, ఐఅండ్‌పీఆర్ అధికారుల డిప్యూటీ సీఎం సమీక్ష**

**- పేదల సొంతింటి కల నిజం చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని హౌజింగ్ శాఖ అధికారులకు ఆదేశించారు.ముఖ్యమంత్రి సొంత జిల్లా నుంచే ఈ ప్రతిష్టాత్మక పథకానికి శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూ, హౌసింగ్, ఐఅండ్‌పీఆర్ ఉన్నతాధికారులతో 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఔటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాటిలైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్‌ఐజి, ఎంఐజి, హెచ్‌ఐజి ఇండ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, కావాల్సిన భూమి కొరకు రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపించి భూమిని సేకరించుకోవాలన్నారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములు సాధించుకోవడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.సినిమా కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాలను తీసుకురావడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచనలను, ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు.రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా ఒక సెక్షన్ ను ఏర్పాటు చేయాలన్నారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యమని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ ఎండి గౌతమ్. ఐఅండ్‌పీఆర్ కమిషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పూజల హరికృష్ణ

- తిరుపతి సన్నిదిలో తెలంగాణ రాష్ట్ర సుభిక్షంగా ఉండాలి
- కుటుంబ సమేతంగా ప్రత్యేక దర్శనం
- టిటిడి అధికారులు హరికృష్ణకు ఘన స్వాగతం పలికారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల సంతోషం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఫలాలు
- ప్రతి గడపకు ఇందిరమ్మ రాజ్యం
- భవిష్యత్తు ఎన్నికలో ప్రతి పల్లెలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుంది



సిద్దిపేట పవర్ దినపత్రిక: వెంకన్న దయతో తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. శనివారం ఆయన తిరుమల వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి దయతో రాష్ట్ర ప్రజలు సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని తిరుమల శ్రీవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని ప్రజలు మళ్లీ ఇందర్మ రాజ్యం ఏర్పడిందని ప్రజల ముఖంలో చిరునవ్వుతో ఉన్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి పల్లెలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని తెలిపారు. వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలకు ఎటువంటి కష్టాలు రాకుండా ఉండాలని రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నాయకులకు వెంకన్న ఆశీస్సులు ఉండాలని కోరారు.

# మేము 100% సర్వే జరిగింది అని చెప్పలేదు

సిద్ధిపేట పవర్ దినపత్రిక: తెలంగాణ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటిసారిగా మా నాయకుడు రాహుల్ గాంధీ గారి ఎన్నికల హామీ మేరకు భారత్ జూడో పాదయాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా తిరిగే సందర్భంలో ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ఎవరికిఎంతో వారికంతా రావాలని దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా రాష్ట్రంలో అధికారంలోకి వస్తె రాష్ట్రంలో కుల సర్వే చేస్తామని హామీ ఇచ్చారు..దానిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పక్షాన లక్ష మంది ఉ ద్యోగులతో 150 ఇళ్లకు ఒకరు చొప్పున కుల సర్వే జరిగింది. 3.1 % అందులో హైదరాబాద్ నగరంలో రెండున్నర లక్షల ఇళు మొత్తం మూడు లక్షల 54 వేల ఇల్లు మిగిలిపోయాయని చెప్పడం జరిగింది. ఒక కోటి 15 లక్షల ఇళ్లకు గాను. ఒక కోటి 12 లక్షల ఇళ్లలో సర్వే జరిగింది. ఈ సర్వే జరిగిన సందర్భంలో అన్ని రాజకీయ పార్టీలు సర్వే జరగాలని తీర్మానానికి అరకొరా మద్దతు ఇచ్చి సర్వే జరిగిన తర్వాత కూడా శాసనసభలో చర్చకు పెడితే అరకోరా మద్దతు ఇచ్చి వాళ్ల యొక్క బుద్ధిని చాటుకున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ కోసం జరుగుతున్న ఈ కులాల సర్వేలో అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి నిన్న కాంగ్రెస్ శ్రేణుల సమావేశంలో మాట్లాడింది భారత ప్రధానమంత్రి పుట్టు బీసీ కాదు..1994లో చరణ్ దాసు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మారిందా.. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్చుకున్నారా అనే అంశాన్ని పక్కన పెడితే ఒకప్పుడు ఆయన బీసీ కన్వర్ట్ గా మారారు .కిషన్ రెడ్డి మిగతా కులాల గురించి మాట్లాడుతున్నారు.దేశంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్ మిగతా బిజెపి నాయకులను అడుగుతున్నా ప్రధానమంత్రి కులానికి సంబంధించిన ప్రస్తావన తెచ్చి తెలంగాణ బలహీన వర్గాలకు అన్యాయం చేసే ప్రయత్నం మానుకోండి. 1994 లో అయ్యాడా .. 2004 లో ముఖ్యమంత్రి అయిన తరువాత అయ్యాడా అనేది ఐదారు సంవత్సరాల తేడా కావచ్చు.తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం జరుగుతున్న సర్వేకు మిగిలిన వారికి 16 వ తేది నుండి 28 తేదీ వరకు అవకాశం ఇచ్చాం. మీకు వీలైతే హైదరాబాదు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి ఎక్కడైనా మిస్ అయిన



వారిని చైతన్యపరిచి తెలంగాణ జనాభా లెక్కల్లో ఉండాలని చెప్పండి. కుల సర్వే జనాభా లెక్కల్లో పేర్లు ఇయ్యక సమాచారం ఇవ్వక స్పందించక ఏది పడితే అది మాట్లాడితే మంచిది కాదు. తెలంగాణ ప్రభుత్వం చేసిన సర్వే ను చట్టబద్ధం చేయడానికి క్యాబినెట్ లో పెట్టి తెలంగాణ జనాభా లెక్కల్లో 56% బీసీలు వచ్చారు వాళ్ళకి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన దానికనుగుణంగా క్యాబినెట్ తీర్మానం చేయబోతున్నాం. క్యాబినెట్ తీర్మానం తో పాటు శాసనసభలో చట్టం తీసుకొస్తాం. రాజకీయ విద్య ఉపాధి అవకాశాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని శాసనసభ వేదికగా చట్టం చేయబోతున్నాం. .

# నేను అందరికీ నచ్చాలని లేదు, ముఖ్యమంత్రి

- ఎప్పటికీ వేలెత్తి చూపించే పరిస్థితిని తెచ్చుకోనని వ్యాఖ్య
- కొంతమంది తనను లక్ష్యంగా చేసుకొని మాట్లాడుతున్నారని ఆవేదన
- తలసాని, సబితా ఇంద్రారెడ్డి ఏ పార్టీ బీఫాంపై గెలిచి..
- ఎవరి హయాంలో మంత్రులయ్యారని ప్రశ్న



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, తాను అందరికీ నచ్చాలనేమీ లేదని, కొందరికి నచ్చవచ్చు, ఇంకొందరికి నచ్చకపోవచ్చని అన్నారు. తనను ముఖ్యమంత్రిగా కూడా కొందరు అంగీకరించకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఎవరూ వేలెత్తి చూపే పరిస్థితి తెచ్చుకోనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు తననే ప్రశ్నిస్తారని ఆయన అన్నారు. ఇచ్చిన ప్రతి గ్యారెంటీని తప్పకుండా అమలు చేస్తానని ఆయన పునరుద్ఘాటించారు. కొందరు తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, వారు అంతకు మించి ఏమీ చేయలేరని ఆయన అన్నారు. విమర్శలను పట్టించుకుంటే తాను ముందుకు వెళ్లలేనని ముఖ్యమంత్రి అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల గురించి ప్రస్తావిస్తూ, గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏ పార్టీ బీఫారంపై గెలిచారో, ఆ తర్వాత ఏ పార్టీలో చేరారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. వారు ఎవరి హయాంలో మంత్రులయ్యారో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పాలని ఆయన నిలదీశారు. మంత్రివర్గ విస్తరణ తన ఒక్కడి నిర్ణయం కాదని ఆయన స్పష్టం చేశారు.






# టీచర్లకు అండగా ఉండే వ్యక్తి జగ్గ మల్లారెడ్డి



సిద్ధిపేట పవర్ దినపత్రిక: ఉమ్మడి మెదక్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గ మల్లారెడ్డి కి మద్దతుగా తెలుపుతున్నట్లు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి తెలిపారు. కొంత మంది పదవులను అడ్డుపెట్టుకొని వ్యాపారాలు చేస్తున్నారు, కానీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లా రెడ్డి మా టీచర్ లకు అండగా నిలబడే వ్యక్తి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఉమ్మడి మెదక్ కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గ మల్లారెడ్డి కి మద్దతుగా బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. జగ్గ మల్లారెడ్డి ఎల్లవేళలా, అందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు. టీచర్ల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గ మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిస్మాట్ సంఘం ప్రతినిధులు భగవాన్ రెడ్డి, సికిందర్, సంపత్, సత్యం, వెంకటేష్, తదితరులున్నారు.

# రైతుల ఉసురు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

సిద్దిపేట పవర్ దినపత్రిక: కొమురవెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి కీర్తన కిషన్ గారి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. జనగామ శాసనసభ సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు శాసనసభ సమావేశాలు జరిగినప్పుడు నియోజకవర్గానికి సంబంధించి తపస్పల్లి రిజర్వాయర్ ద్వారా మండల కేంద్రంలోని పలు గ్రామాల చెరువులను కుంటలను నింపాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది కానీ



అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ గ్రామాల్లో రైతులు తమ ఫోలాల్లో నాట్లు అయిపోయి సాగు నీళ్ల కోసం రైతులు తండ్లాడుతుంటే ప్రభుత్వం అధికారులు తమ మొండి వైఖరినీ వీడటం లేదు వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో చెరువులను కుంటలను నింపి రైతులకు కెనాల్ కాలువల ద్వారా రైతుల పొలాల్లోకి నీళ్లు అందియాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నము లేనిపక్షంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామని అధికారులను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల జెడ్పిటిసి సిలువేరు సిద్ధప్ప సీనియర్ నాయకులు గొల్లపల్లి కిష్టయ్య ముత్యం నర్సింలు కొమురవెల్లి గ్రామం మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీధర్ పోతుగంటి కొమురెల్లి అన్నబోయేన రవీందర్ లెనిన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి మచ్చందర్ దాసరి బాబు గజ్జ వెంకటేష్ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# రేపు సామాజిక సేవా కార్యక్రమాలకు కేటీఆర్ పిలుపు

- రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు
- రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం చేయాలన్న కేటీఆర్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు జన్మదినం సందర్భంగా ఎల్లుండి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 17న కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈనెల 17వ తేదీన పార్టీ శ్రేణులు ఎవరికి తోచిన విధంగా వారు ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

